# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.07.07.2025.

## బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 05 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 4,000 వేల రూపాయలు జరిమానా విధించిన పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి. భవాని గారు.

నున్న పోలీసు స్టేషన్ పరిదిలో ఫిర్యాది తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాది కూలిపనులు చేసుకుంటున్నట్లు, ఫిర్యాది పెద్ద కుమార్తె (6 సం) అంగన్వాడి చదువుకుంటున్నట్లు, ప్రతి రోజూ లాగా బాలికను ఇంటి దగ్గర వదిలి పనికి వెళ్లినట్లు, ఈ క్రమంలో ఇంటి బయట ఆడుకుంటున్న బాలికను అదే ఏరియాకు చెందిన యువకుడు ఊరదండం సింహాచలం (25) ఒళ్ళో కూర్చోపెట్టుకుని బాలిక డ్రాయర్ తీసి అసభ్యంగా ప్రవర్తించడం గమనించి ఇంటిపక్కన మహిళ గద్దించడంతో అక్కడ నుండి యువకుడు పారిపోయినాడని సదరు యువకుడిపై తగు చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై నున్న పోలీసు వారు క్రైమ్ నెంబర్ **400/2019** U/s 354(బి) IPC & sec 12 of POCSO act గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించిన్నారు.

అప్పటి నున్న ఎస్.ఐ.రాజుగారు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసి ది **18.11.2019** తేదీన నిందితుడైన విజయవాడ నున్న, వాంబే కాలని ఏరియాకు చెందిన ఊరదండం సింహాచలం (25 సం) ను అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది.

**విచారణ అనంతరం నిందితుడు అయిన ఊరదండం సింహాచలం (25సం) పై నేరం ఋజువైనందున ది.07.07.2025 వ తేదీన విజయవాడ POCSO Court, జడ్జి శ్రీమతి వి.భవానీ గారు నిందితుడుకి 05 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 4000 వేల రూపాయలు జరిమాన విధించడం జరిగింది. బాధిత బాలికకు 01 లక్ష రూపాయల నష్టపరిహారం వచ్చేలా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆధారిటీ వారిని ఆదేశించడం జరిగింది.**

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ **శ్రీమతి వి.కృష్ణ వేణి** గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వరరావు గారు, నున్న సి. ఐ. శ్రీ కృష్ణ మోహన్ గారు మరియు, సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 09 మంది సాక్షులను విచారించడం జరిగింది.

★★★